www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

ఆదివారం

20 ఏప్రిల్ 2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రిజకీయాలు, సామాజిక
అంశిలపై అవగాహన ఉండి..
రియగల వరికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

# సంవత్సరీకము



స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం
చైత్ర మాస బ.సప్తమి
తేది. 20042025 ఆదివారం
మా తల్లి గారైన

**కీ.శే.తొగరు విజయ గారి**

సంవత్సరీకము జరుపబడును.
కావున తామెల్లరు విచ్చేసి,
మా తల్లి గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని
కోరుచున్నాము.

కార్యస్థలం:
స్వగృహం, గ్రా॥ ఝుల్లి,
మం॥ చెన్నారావుపేట, జి॥ వరంగల్,

**Cell: 9642734300**

సహపంక్తి భోజనం :
తేది. 20.04.2025 ఆదివారం
మధ్యాహ్నం 12.30 గంటల నుండి..

ఇట్లు

**కుమారుడు, కోడలు**
**తొగరు చెన్నారెడ్డి– రవళి**

కుమార్తె, అల్లుడు :
నాగిరెడ్డి చేతన–సునీల్‌కుమార్‌రెడ్డి

తల్లిదండ్రులు
నాగం ప్రమీల– కీ.శే. నారాయణరెడ్డి

కుటుంబ సభ్యులు :
తొగరు శిల్ప శ్రీపాల్ రెడ్డి,
గీత సునీల్ రెడ్డి, రాధిక
కీ.శే. విజయ్ పాల్ రెడ్డి

# కీ.శే.తొగరు విజయ గారు



## బదిలీపై వెళుతున్న జిల్లా జడ్జికి సన్మానం

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా జడ్జిగా పని చేస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టుకు బదిలీపై వెళుతున్న కర్ణ కుమార్ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. నిర్మల్ జిల్లా జడ్జిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.



## చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు


**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని ముత్యంపేట లోని అంగన్వాడీ సెంటర్ ను శనివారం రోజు అర్బీ ఎస్కె సందర్శించింది. ఈ సందర్భంగా డా. శ్రవణ్ కుమార్, డా.స్వాతి చిన్నారుల ఆరోగ్యాన్ని పరీక్షించి వారి ఆరోగ్యానికి సంబందించి అంగన్వాడీ టీచర్ తాళ్ల శోభరాణికి పలు సూచనలు అందించారు .



## సమ్మెను జయప్రదం చేయండి

**కలంజ్యోతి, నర్సాపూర్:** మే 20 నుంచి దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు పిలుపునిచ్చారు. హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని మోదీ ప్రభుత్వాన్ని విమర్శించారు. 8 గంటలు ఉన్న కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు. సమావేశంలో మండల కన్వీనర్ పి మంగా, నాయకులు వీరేశం, శేఖర్, బాలరాజ్, సాయిలు, షబ్బీర్, భిక్షపతి, గోపాల్, ప్రశాంతి, విజయ, తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధిలో భాగస్వాములుకండి

### సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ అభివృద్ధికి చేతనైనంత చేయూతనివ్వండి
- ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం
- టోక్యోలో జపాన్ తెలుగు సమాఖ్య సమావేశంలో ముఖ్యమంత్రి



**కలంజ్యోతి, హైదరాబాద్ :**

తమ జన్మభూమి, తెలంగాణ అభివృద్ధికి ప్రవాస భారతీయులు తమ వంతు సహకారం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. జపాన్ దేశ పర్యటనలో ఉన్న ఆయన శనివారం టోక్యో నగరంలో జరిగిన 'జపాన్ తెలుగు సమాఖ్య' సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జపాన్ తెలుగు సమాఖ్య ప్రతినిధుల, టోక్యోలో స్థిరపడిన తెలుగు ప్రజలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. తెలంగాణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలు కాబోతున్నాయని సీఎం వివరించారు. వీటితో పాటు తెలంగాణకు మరిన్ని పరిశ్రమలతో పాటు పెట్టుబడులు పెరగాలన్నారు. తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని చెప్పారు. అలాగే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించడానికి ప్రవాసులు ఎవరికి చేతనైనంత వారు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఎంతో ఉంటుందని చెప్పారు. న్యూయార్క్‌లో హడ్సన్ రివర్ ఫ్రంట్, లండన్‌లో థేమ్స్, సియోల్ నగరంలో రివర్ ఫ్రంట్లతో పాటు టోక్యో నగరంలో వాటర్ ఫ్రంట్లను పరిశీలించామని, ఇదే కోవలో హైదరాబాద్ నగర అభివృద్ధి కి మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టినట్లు వివరించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టతలచిన మూసీ ప్రక్షాళనను బీజేపీ నేతలు తమ స్వార్ధ రాజకీయాల కోసం అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. నీరు,మన సంస్కృతి, అభివృద్ధికి తెలంగాణ ప్రతీక అని చెప్పారు. కాలుష్యం కారణంగా ఢిల్లీ నగరం స్తంభించిపోయే పరిస్థితులను గమనిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల నుంచి గుణపాఠం నేర్చుకోవలసిన అవసం ఉందని అన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ అభివృద్ధి సాధించడంలో అందరి సహకారం కావాలని రేవంత్ రెడ్డి కోరారు.

## బెంగాల్ అల్లర్లపై వీహెచ్‌పీ నిరసన

### దిల్‌షుఖ్‌నగర్‌లో భారీ ర్యాలీ

**కలంజ్యోతి, హైదరాబాద్ :** పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లోని ముర్షిదాబాద్ ప్రాంతంలో చెలరేగిన మతపరమైన హింసకు నిరసనగా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో దిల్‌షుఖ్‌నగర్‌లో భారీ నిరసన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా వీహెచ్ పీ నేతలు.. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మమత సారధ్యంలోని ప్రభుత్వం నిరసన ల పేరుతో మతపరమైన హింసకు పాల్పడుతుందని ఆరోపించారు. బెంగాల్ హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కాగా ముందస్తుగా ఈ నిరసనల సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమై న పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు ముర్షిదాబాద్ అల్లర్లపై కలకత్తా హైకోర్టు విచారణ చేపట్టింది. అక్కడి పరిస్థితిని చక్కదిద్దేందుకు కేంద్ర బలగాలను రంగంలోకి దిగాలని ఆదేశాలు జారీ చేసింది.



# ప్రణాళికాబద్ధంగా కొనుగోళ్లు

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానా కాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ డి ఆర్ డి ఏ రఘువరన్ డిపిఓ నీటిపారుదల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి




## కలెక్టర్ సత్యప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం భీమా రం మండలం ఎంపీపీఎస్ మండల్ పరిషత్ ప్రైమరీ స్కూల్,అ నంతరం వెల్గటూర్ మండలం లోని రైతు వేదికల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం) 2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ధర్మపురి శాసనసభ్యుల తో కలిసి కలె క్టర్ పాల్గొన్నారు హాజరయ్యారు. ఈ సందర్భం గా ప్రభుత్వ విప్ అడ్లు లక్ష్మణ్ కుమార్ మాట్లాడు తూ.. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూభారతి భూ సమస్యలు పరి ష్కారం అవుతాయన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందు కు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొ చ్చిందని తెలిపారు. జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి దివాకర్ రెడ్డి. జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూదన్ భీమారం తహసీల్దార్లు రవి కిరణ్.. వెల్గటూర్ తహసిల్దార్ వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే డబుల్ ఇళ్లు ఆలస్యం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**కలంజ్యోతి, జగిత్యాల :** గత ప్రభుత్వ హయాంలో నిధులు విడుదల చేయడంలో జాప్యం వల్లే నూకపల్లి డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పనుల్లో జాప్యం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల మోతే పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. నూకపల్లి, నర్సింగాపూర్ పరిసర ప్రాంత సర్వే నెంబర్లు జగిత్యాల మున్సిపల్ లో కలపడం కోసం క్యాబినెట్ ఆమోదం తెలపగా.. గవర్నర్ ఆమోదంతో అసెంబ్లీ లో మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి 1500 ఇండ్లు మంజూరు అయ్యాయన్నారు. కార్యక్రమంలో గిరి నాగభూషణం, జ్యోతి లక్ష్మణ్, శ్రీనివాస్, నాగయ్య, బాల ముకుందం, రాము, డిష్ జగన్, కోరే గంగమల్లు ,కూసరి అనిల్, వీరబత్తిని శీను, క్యదాసు నవీన్, వద్దీ రామ్మోహన్రావు ,అల్లే గంగాసాగర్, పిట్ట ధర్మరాజు, దాసరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు

## ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** ఏప్రిల్ వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన లవంగ చిన్నమ్మ అనే వృద్ధురాలిని ఆమె ఏకైక కొడుకు గోవర్ధన్ శనివారం ఇంటి నుంచి గెంటేశారు. ఆమె సొంత ఇంటి నుంచి తిట్టి, కొట్టి గెంటి వేసి చంపుతానని బెదిరించడంతో శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది. దాంతో ఆ వృద్ధురాలి తరపున హరి అశోక్ కుమార్ జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు. నిబంధనలు పాటించకుండా తల్లిని నిర్లక్షం చేస్తున్న ఆమె కుమారుడికి మూడు నెలల జైలు శిక్ష వేయాలని కోరారు. లవంగ చిన్నమ్మ కు ఆమె ఇంటిలోనే నివసించడానికి, ఆమెకు పోషణ, వైద్యఖర్చులు కొడుకు నుంచి ఇప్పించాలని పేర్కొన్నారు. వ్యవసాయ పట్టా భూమి సాగు చేసుకునే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్ తదితరులున్నారు.



# అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జాబితాపూర్ గ్రామానికి చెందిన 42 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కూడిన కాటమయ్య రక్షణ కిట్ల ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గౌడన్న లకు రక్షణగా కాటమయ్య కిట్లు ఎంతో ఉపయోగపడుతుందని, గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత,ఎమ్మెర్వో శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్ఐ లు రాజేందర్, స్వప్న, మేఘమాల, బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, చెరుకు జాన్, బొమ్మ కంటి లక్ష్మి నారాయణ, తాంద్ర జలంధర్ జగదీశ్వర్, అధికారులు, గౌడ సంఘం నాయకులు గ్రామ, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రోటోకాల్ రగడ

**పీఏసీఎస్ సీఈవోలపై ఫిర్యాదు చేసిన మార్కెట్ చైర్మన్**


**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని నూకపల్లి, పోతారం సింగిల్ విండో పరిధిలో గల పలు గ్రామాల్లో శనివారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఓపెనింగ్ లో ప్రోటోకాల్ రగడ తలెత్తింది. రెండు రోజుల కిందట రోడ్డు ఇవతల గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. చైర్మన్లు అందుబాటులో లేరనే కారణం చేత నూకపల్లి, పోతారం సొసైటీ పరిధిలో ఏర్పాట్లు చేయలేదు. దాంతో రైతుల ఇబ్బందుల దృష్ట్యా శనివారం కేంద్రాలను ఓపెన్ చేయాలని తహసీల్దార్ సీఈఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రాజారాం, పోతారం, గొల్లపల్లె, ఓబులాపూర్, రాంపూర్ గ్రామాల్లో ఏర్పాట్లు చేయగా ప్రోటోకాల్ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య గొడవ తలెత్తింది. మార్కెట్ కమిటీ చైర్మన్ వచ్చే వరకు ప్రారంభోత్సవం ఆపాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేసినప్పటికీ ఆయా చైర్మన్లు పట్టించుకోకుండా ఓపెన్ చేయడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రోటోకాల్ విషయానికి వస్తే ఎమ్మెల్సీ రమణ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ని మీరు ఆహ్వానించలేదని బీఆర్ఎస్ కు చెందిన చైర్మన్లు సాగర్ రావు, మధుసూదన్ రావు ప్రశ్నించగా, మీ పదవీ కాలం ముగిసినప్పటికీ ఏ అధికారంతో ప్రారంభిస్తున్నట్లు అని కాంగ్రెస్ నాయకులు ఎదురు దాడికి దిగారు. కాగా, ఈ విషయంపై మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సొసైటీల సీఈఓలపై జిల్లా సహకార అధికారితో పాటు, కలెక్టర్, జేసీలకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నియోజకవర్గంలోని శివంపేట్ మండల్ నవాబ్ పేట్ గ్రామంలో సాబేర ఉన్నిసా బేగం, నరాల సహదేవ్, మేకల పోచయ్య, రగోజి ప్రశాంత్,దుగూరు సత్యనారాయణ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆయన కుటుంబాలను పరామర్శించి, ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేలు, నిత్య అవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి , నల్ల రవిగౌడ్ , మాజీ వార్డు సభ్యులు ఇంద్రేష్, మున్నూరు మల్లేష్ , చీల వెంకటేష్ , లంబాడి సరోజ, నరాల లక్ష్మయ్య గ్రామ నాయకులు నల్ల హరిగౌడ్, రంగ జనార్దన్ గౌడ్, రామారం గోవర్ధన్ రెడ్డి, సురకంటి గణేష్, రామారం మాధవరెడ్డి, సురకంటి మధురెడ్డి, రంగరాజుగౌడ్, సురకంటి మల్లారెడ్డి, మునీగొండ మోహన్, రంగ మహేష్ గౌడ్, షాపూర్ మహేష్, సురకంటి విజేందర్ రెడ్డి, రాంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఏనుగు నరేందర్ రెడ్డి, ఖలీల్, రంగా వినోద్ గౌడ్, ముజ్జు, లంబడి శ్రీకాంత్, మన్నె రాజు, పబ్బ సాయిరాం, చెంది మల్లేష్, చెంది శ్రీనివాస్, నరాల నాగరాజు, భాస్కర్ శర్వాణి బాలకిషన్, నరాల వెంకటయ్య, ఉప్పరి ఆంజనేయులు, ఉప్పరి రవి, మైపాల్ రెడ్డి, నర్సింగ్, దుగురు శివులు, దుగూర్ రాజు బండ ఆంజనేయులు, బండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క**




**కలంజ్యోతి, నిర్మల్:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. నిర్మల్ కలెక్టరేట్ లో పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమం పై ఉమ్మడి జిల్లా అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న మంత్రికి పోలీసులు గౌరవ వందనం ఇచ్చారు. అనంతరం, మహిళా పోలీసులచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శివాంగి' బృందాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఇది రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. జిల్లాలోని సమాఖ్య సంఘాలకు, మెప్మాలకు మంజూరైన చెక్కులను మంత్రి, కలెక్టర్ అభిలాష అభినవ్, ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేశారు. బ్యాంకు లింకేజీ, రుణాల మంజూరు, వసూలులో నిర్మల్ జిల్లా ప్రగతిశీలంగా ఉందని మంత్రి ప్రశంసించారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, టెండర్ దశ నుంచే పనులు వేగవంతంగా ప్రారంభించి, వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలన్నారు. ఇప్పటికీ ప్రారంభం కాని పనులకు వెంటనే కొత్త టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. ఆలస్యం చేస్తున్న గుత్తేదారులకు నోటీసులు జారీ చేసి పనులు పూర్తి చేయించాల్సిన అవసరం ఉందని సూచించారు. పనులన్నీ నాణ్యతతో ఉండాలని స్పష్టం చేశారు. వర్షాకాలం ప్రారంభానికి ముందు అభివృద్ధి పనులను పూర్తిచేయడం ఇంజనీరింగ్ అధికారుల బాధ్యత అని తెలిపారు. కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. సాగునీరు చివరి తడి వరకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో త్రాగునీటి సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పనులను వేగంగా పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాగునీటి సమస్యలు ఎదురవకుండా ముందస్తు ఏర్పాట్లు చేశామని, సాగునీరు అందించేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. అనంతరం జిల్లాల వారీగా అభివృద్ధి పనులపై మంత్రి చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే దండే విటల్, పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్, ఖానాపూర్, సిర్పూర్, అసిఫాబాద్, బోథ్ ల శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, పవార్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్ పటేల్, పాల్వాయి హరీష్ బాబు, కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఇతర ప్రజా ప్రతినిధులు, ఐ సి డి ఎస్ కమిషనర్ అనితా రామచంద్రన్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కుష్బూ గుప్త, దీపక్ తివారి, కిషోర్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పురుషులతో సమానంగా మహిళా పోలీసుల కృషి


పురుషులతో సమానంగా మహిళా పోలీసులు విధులు నిర్వహించడం అభినందనీయమని మంత్రి ధనసరి సీతక్క అన్నారు. తొలిసారిగా మహిళా పోలీసులతో 'శివంగి' పోలీసు బృందాన్ని ఏర్పాటు చేయటంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే తొలిసారి మహిళా పోలీసులతో నిర్మల్ జిల్లాలో ఏర్పాటు చేసిన శివంగి బృందాన్ని ఆమె శనివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న సంకల్పంతో చేసిన ఈ ప్రయత్నాన్ని ఆమె అభినందించారు. కఠోర శిక్షణ తర్వాత మహిళా పోలీసు కమాండోలు 'టీం శివంగి'గా ఏర్పాటయ్యారన్నారు. ఇటీవలే మామడ చిట్టడవిలో తప్పిపోయిన నలుగురి ఆడవారిని వెతికి పట్టుకోవటం లో వీరు పడ్డ కష్టం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా లేని రీతిలో సరికొత్త ఆలోచనకు పునాది వేసిన ఎస్పీని అభినందించారు. ఎంపిక చేసిన మహిళా సిబ్బందికి పురుషులతో పాటు సమానంగా 45 రోజుల కఠోర శిక్షణను అందించినట్లు ఎస్పీ జి.జానకి షర్మిల తెలిపారు. శివంగి టీం ద్వారా మహిళలకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామన్నారు.





కలంజ్యోతి 5
ఆదివారం 20.04.2025 General News

# అంజన్న ఆలయంలో భక్తుల సందడి



కలంజ్యోతి, మల్యాల : కొండగట్టు ఆంజనేయ స్వామి వారి ఆలయానికి శనివారం స్వామికి ప్రీతికరమైన రోజు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో సందడి నెలకొంది. అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ముందుగా భక్తులు తలనీలాలు సమర్పించి, పుష్కరినిలో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి దర్శన అనంతరం తీర్థ ప్రసాదలు స్వీకరిస్తూ బయటకు వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పరివేక్షిస్తున్నారు.

# రేపటి నుంచి సయ్యద్ సదరుద్దీన్ ఉత్సవాలు

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** రేపటి నుంచి సయ్యద్ సదరుద్దీన్ షా ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్టు దర్గా ముతవల్లి షేక్ ఫహీము ద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని నాగనూలు రోడ్డునగల హజ్రత్ సయ్యద్ సద్రుద్దీన్ షా ఖాద్రీ రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలు ఈనెల 21వ తేదీన ప్రారంభ మవుతాయని దర్గా ముతవల్లి షేక్ ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి తెలిపారు. 21వ తేదీ సోమవారం రాత్రి 8:30 నిమిషాలకు మహబూబ్ సుభాని వీధి లోని షేక్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలుదేరి పట్టణ ప్రధాన రహదారి గుండా నాగనూలు రోడ్డుకు చేరుకుని గంధం హజరత్ సయ్యద్ షా రహమతుల్లా అలై దర్గాకు చేరుకుం టుందన్నారు. రాత్రి గంధం అనంతరం దర్గాలో చాదర్ల సమర్పణ ప్రత్యేక భక్తి కార్యక్రమాలతో పాటు ఫాతిహాలు అనంతరం ఖవ్వాలి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. దర్గా ముతవల్లి షేక్ ఫహీమొద్దిన్ చిస్తిఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో మహబుబ్ సుభాని వీధిలోని షేఖ్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలు దేరి భక్తి వచనాలు,డప్పు సాధనతో దర్గా వద్దకు గంధం చేరుకుంటుంది. అనంతరం దర్గా వద్ద ఖవ్వాలి ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్న, ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయి. మరు సటి రోజు 22 వ తేదీ మంగళ వారం ఉదయం భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. మూడవ రోజు 23వ తేదీ బుధ వారం రోజు దర్గా వద్ద చిరాగా (దీపోత్సవం)తో పాటు ధార్మిక, ఆధ్యాత్మిక, అన్నదాన కార్ర్యమాలు ఉంటాయని ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి తెలిపారు.







# అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై సీసీఎస్ పోలీసులు దాడి చేసి 5 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17,060/నగదు,5 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్ల తెలిపారు . ఈ తనిఖీలో కానిస్టేబుల్ లు రమేష్, వినోద్, ఆఫ్రోజ కమలాకర్ పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై సీసీఎస్ దాడి

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకోట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురుని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.11 వేలు, 7మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని మేడిపల్లి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి, పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కానిస్టేబుల్స్ రమేష్, ఆఫ్రోజ్, కమలాకర్, పాల్గొన్నారు.

# చెట్ల నరికివేత పై ఫిర్యాదు

**కలంజ్యోతి , మల్యాల :** మండల కేంద్రంలోని పోచమ్మ వాడలో హరితహారం చెట్ల నరికివేత పై శనివారం మదాం మల్లేశం అనే వ్యక్తి ఎంపీడీవో స్వాతికి ఫిర్యాదు చేశాడు. 14 సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చెట్లు నాటినట్లు, అయితే కొక్కుల రాజు అనే వ్యక్తి రెండు చెట్లు నరికి వేసినట్లు పేర్కొన్నారు . ఇట్టి సంఘటనపై విచారణ జరిపి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోని కోరారు.

# మరో 40 రాఫెల్ కొనుగోలుకు భారత్ సిద్ధం



**న్యూ ఢిల్లీ :** భారత్ ఫ్రాన్స్ నుంచి మరో 40 రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు నిర్ణయించింది. దీంతో చైనా, పాక్ లలో వణుకు ప్రారంభమైంది. భారత వైమానికదళంలో గతంలో ఉన్న విమానాల వాడక సమయం ముగియడంతో పెద్ద ఎత్తున విమానాలను భారత్ కొనుగోలుకు సిద్ధమవుతుంది. గతంలో ఫ్రాన్స్, అమెరికా, రష్ యాలతో కొనుగోలు చేస్తున్న విమానాలకు ఇవి అదనంగా సమకూరనున్నాయి. పాక్, చైనాతో ఒకేసారి యుద్ధ పరిస్థితులు తలెత్తితే అన్న ఆలోచనతోనే ఈ యుద్ధాలు కొనడం అత్యవసరంగా ప్రభుత్వానికి నివేదించినట్లు వైమానిక దళ అధికారులు తెలిపారు. కాగా ఈ ఒప్పందం భారత్–ఫ్రాన్స్ మధ్య జీ2జీ ప్రాతిపదికన జరగనుంది. ఏప్రిల్ 28, 29 తేదీలలో ఫ్రాన్స్ రక్షణ శాఖ మంత్రి భారత్ ను సందర్శించనున్నారు. ఈ పర్యటనలో రఫెల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి రెండు దేశాల మధ్య ఒప్పందం కుదుర్చుకోనున్నారు. ఈ యుద్ధవిమానాలను యుద్ధ నౌకలలో మోహరించనున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఉన్నతస్థాయి చర్చలు జరిగినట్లుగా ఉన్నతాధికారులు ధృవీకరించారు. అదే సమయంలో భారత్ లో రూపొందించే హెలికాప్టర్ల కోసం ఫ్రాన్స్ సంస్ సఫ్రాన్ నుంచి ఇంజిన్లను కొనుగోలు చేయడం, రాఫెల్ రెండో బ్యాచ్ జెట్ల కొనుగోలు వంటి ముఖ్యమైన అంశాలు చర్చించనున్నారు. మల్టీ రోల్ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ (ఎంఆర్ఎఫ్ ఎ) డీల్ గా పేర్కొన్నారు. ఈ డీల్ కింద భారత్ 114 విమానాలను కొనుగోలు చేయాల్సి ఉంది. ఇంకా ఒప్పందం కుదరలేదు. వైమానిక దళం పూర్తి బలం చేకూరాలంటే 43 యుద్ధ విమానాలుండాలి. కానీ ప్రస్తుతం 31 విమానాలు మాత్రమే ఉన్నాయి. ఇంకోవైపు హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ ఎఎల్) 2030 నాటికి 97 తేజస్ ఎంకె 1ఎ జెట్ లను డెలివరీ చేయాలని ప్రణాళిక వేసింది.



# బంగ్లా వెళ్లొద్దు

## అమెరికన్లకు హెచ్చరిక

**వాషింగ్టన్:** బంగ్లాదేశ్ కు వెళ్లే అమెరికన్లకు అమెరికా విదేశాంగ శాఖ, బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ లెవల్ 3, 4 హెచ్చరికలను జారీ చేసింది. అత్యవసరమైతేనే వెళ్లాలని పేర్కొంది. లేకుంటే పర్యటనను మానుకోవాలని పేర్కొంది. చిట్టగాంగ్ కొండ ప్రయాణాన్ని పూర్తిగా నిషేధించింది. బంగ్లాలో అశాంతి, హింసాత్మక ఘటనలు,ఉగ్రవాద ఘటనలు, దొంగతనాలు, కిడ్నాప్ లు, మత సమావేశాలు పెరిగాయని అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే వెళ్లిన వారు వీటిబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. రద్దీ ప్రాంతాల్లో దోపిడీ, దొంగతనాలు, అక్రమ మాదకద్రవ్యాల వంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. విదేశీయులను లక్ష్యంగా చేసుకుంటున్న సంఘటనలు అనేకం ఉన్నాయని వీటిని దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొంది. బంగ్లాదేశ్ లో పనిచేసే అమెరికా ప్రభుత్వ ఉద్యోగులు దౌత్యపరమైన చర్చల్లో మాత్రమే భద్రతలో పాల్గొనాలని, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని తెలిపింది. ఖగ్రాచారి, రంగమతి, బందర్బన్ కొండ ప్రాంతాల్లో పర్యటనలు వద్దని తలెఇపింది. పర్యాటక ప్రాంతాల్లో ఉగ్రవాద, ఐఈడీ పేలుళ్లు, కాల్పుల ముప్పు పొంచి ఉందని తెలిపింది.



# మై క్వీన్..

సౌందర్య, సావిత్రి తర్వా హోమ్లీ హీరోయిన్‌గా పేరు దక్కించుకుంది సీనియర్ నటి స్నేహ. ఈ బ్యూటీ అనేక సినిమాల్లో నటించి.. తన అందం, అభినయం, నటన, డ్యాన్స్‌తో తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. సంప్రదాయ లుక్‌లో ఎంతో పద్ధతిగా కనిపించి స్నేహ నెటిజన్ల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. అద్భుత నటిగా గుర్తింపు సంపాదించుకుంది. ప్రియమైన నీకు, తొలి వలపు, హనుమాన్ జంక్షన్, రాజు, వసూల్ రాజా మాబ్స్, ఆటోగ్రాఫ్, వెంకీ, ఆయుధం, సంక్రాంతి,రాధా గోపాలం, శ్రీ రామదాసు, చిన్నా, నీ సుఖే నే కొరుకున్నా, పాండు రంగడు వంటి సినిమాల్లో నటించి జనాల్లో ఫుల్ క్రేజ్ సొంతం చేసుకుంది. వివాహనంతరం మళ్లీ చాలా ఏళ్ల అనంతరం వినయ విధేయ రామ తో రీఎంట్రీ ఇచ్చింది. ఇకపోతే స్నేహ తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్ ఉంటూ తరచూ ఏదో ఒక పోస్ట్ పెడుతుంది. తాజాగా ఈ బ్యూటీ ఆకట్టుకునే డ్రెస్ ధరించి.. కాటుక కళ్లతో నెటిజన్లను ఫిదా చేస్తుంది. స్నేహ లేటెస్ట్ పిక్స్ వీక్షించిన జనాలు వరుస కామెంట్లతో ముంచెత్తుతున్నారు. మై క్వీన్, లుకింగ్ గార్జియస్ అంటూ కామెంట్లు చేస్తున్నారు.